# సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి



అచ్చంపేట 5వ వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



బల్మూరు మండలం రామాజిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

అచ్చంపేట టౌన్, నవంబర్ 1: సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పోకల మనో హర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక నాయకులతో కలిసి పట్టణంలోని పట్టణంలోని 14,5వ వార్డులలో వార్డు కౌన్సిలర్‌లు, వార్డు ఇంచార్జ్‌లు, బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. చిన్న చిన్న గల్లీలను సైతం సీసీ రోడ్ల నిర్మాణాలు చేప ట్టామని, ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా డ్రైనేజీ వ్యవస్తను యుద్ధ ప్రాతిపదికన చేప ట్టామని వివరిం చారు. అచ్చంపేట పట్టణంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి అచ్చంపేట పరిసర ప్రాంత ప్రజలు ఆరోగ్య సమస్యలతో సుదూర పట్టణాలకు వెళ్ల కుండా ఇక్కడే కార్పొరేట్ వైద్యాన్ని అందిం చామని ఓటర్లకు తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో త్రాగునీటికి, సాగునీటికి ఎంతో క్లిష్టంగా ఉండేదని, తెలం గాణా ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చొరవతో ముఖ్యమంత్రి కెసీఆర్‌పై ఒత్తిడి పెంచి అచ్చం పేటకు తాగు, సాగునీటి కష్టాలను కడతేర్చారని తెలిపారు. ఎండాకాలంలో కూడా నిండు కుండలా చెరు వులు ఉన్నా యంటే దానికి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రోద్బలంతో ఆయన ప్రారం భించిన లిఫ్ట్ ఇరిగేషన్‌ల ద్వారా అని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అందరికి చేరాల ఎమ్మెల్యే కృషి చేశారని, గత పాలకులు సంక్షేమ పథకాలు దళారుల చేతివాటంతో ప్రజలను ఇబ్బం దులకు గురిచేశారని గుర్తుచేశారు. మనకు మరిన్ని సంక్షేమ ఫలాలు అందాలన్నా, నియో జకవర్గం అభివృద్ధి చెందాలన్నా మళ్లీ బిఆర్ఎస్ ఓటు వేసి భారీ మెజార్టీతో విజయాన్ని అందించాలని ఓటరులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పోకల మనో హర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ్మా గౌడ్, 5వ వార్డు ఇంచార్జ్ ఆకుల శ్రీను, కార్యకర్తలు గొర్ల నర్సింహ్మా, ఎస్‌కె షకీర్, అమర్, ఎండి కరీం, రామకృష్ణ గౌడ్, 14వ వార్డు కౌన్సిలర్ కుతుబుద్దీన్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గువ్వల గెలుపే లక్ష్యం..

బల్మూరు, నవంబర్1: అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలుపే లక్ష్యంగా మండలంలోని పార్టీ నాయకులు, ప్రజా ప్ర తిని ధులు ప్రచారం నిర్వహించారు. బుధవారం మండలంలోని రామా జీపల్లి, మహదేవపూర్, బల్మూరు తదితర గ్రామల్లో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఇంటింటికి వెళ్లీ 9సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి పథకాలను, సంక్షేమ ఫలాలు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆంజనేయులు, సర్పంచులు శివ శంకర్, కృష్ణయ్య, నాయకులు తిరుపతయ్య, రాములు, సురేశ్, మల్లయ్య, వెంకటయ్య, చంద్రమోహన్ ఉన్నారు.

## చదువుతోనే సమాజంలో గుర్తింపు



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

అచ్చంపేట టౌన్, నవం బర్ 1: చదువుతోనే సమా జంలో గుర్తింపు ఉంటుందని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. ఉన్న మౌలిక వసతులు వినియో గించుకొని కష్టపడి ఉన్నత చదువుతో సమా జంలో ఉన్నత స్థాయికి ఎద గాలన్నారు. పట్టణంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొన సాగుతున్న బాలికల బాలసదన్‌ను కలెక్టర్ బుధవారం సందర్శిం చారు. మౌలిక వస తులను పరి శీలించారు. బాలసదన్‌లో చదువుతున్న అర్బన్, సెమీ అర్బన్ 43 మంది విద్యార్థినుల వివరాలు అడిగి తెలు సుకున్నారు. అమ్మాయిలు చేపట్టిన స్వీయ రక్షణ కార్యక్ర మాలను వీక్షిం చారు. విద్యార్థినులతో కలిసి ఆయన కేక్ కట్‌చేసి వారికి శుభాకాం క్షలు తెలిపారు. కార్యక్రమంలో శిశుసంక్షేమ శాఖ జిల్లా అధికారి వెంకటలక్ష్మి, ఆర్డీవో గోపిరామ్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ లక్ష్మణ్‌రావు, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీశైలం, అచ్చంపేట సీడీపీవో దమయంతి, సఖి కోఆర్డినేటర్ సునీత, బాలసదన్ సూపరిం టెండెంట్ భాగ్యలక్ష్మి, ఉమెన్ హబ్ కోఆర్డినేటర్ శ్వేత, సిబ్బంది ఉన్నారు.

## ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

■ తాసీల్దార్, సిబ్బందితో కలెక్టర్ సమీక్ష

అచ్చంపేట రూరల్, నవంబర్ 1: శాసన సభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం అచ్చంపేట రిటర్నింగ్ కార్యాలయంలో తాసీల్దార్, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 19 తర్వాత ఓటరు నమోదు కోసం వచ్చిన ఫామ్–8 లను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులను ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా వచ్చిన దరఖాస్తుల వివరాలపై సమీక్షించారు. ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు సమన్వయం చేసుకోని విధులను నిర్వహించాలన్నారు. ఈనెల 3న నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుండడంతో తగిన ఏర్పాట్లు చేయాలని ఆర్వో గోపిరామ్‌ను ఆదేశించారు. సమావేశంలో ఎనిమిది మండలాల తాసీల్దార్లు ,సిబ్బంది హాజరయ్యారు.

## అధికారులు బాధ్యతగా పనిచేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శాంతాబాయి

అచ్చంపేట రూరల్, నవంబర్ 1: మండల అధికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్క రించడంలో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపీపీ శాంతాబాయి అన్నారు. బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ సెంట ర్‌లను గ్రామాలలో సక్రమంగా నడపడం లేదని సమయ పాలన పాటించడం లేదని ఘణపూర్ ఎంపీటీసీ సభవత్ హరిలాల్ సభ దృష్టికి తీసుకువచ్చారు.గ్రామాల్లో సక్రమంగా విద్యుత్ ఉండడం లేదని స్థానికంగా సబ్ స్టేషన్‌లలో అప్రకటితంగా విద్యుత్ కోతలు విధిస్తున్నారని సభ్యులు పలువురు ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్ గౌడ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పామాయిల్ పంట పరిశీలన

అచ్చంపేట రూరల్, నవంబర్ 1: మండలంలోని సింగారం గ్రామంలో బుధవారం కృషి వాస కంపెనికి చెందిన ప్రతినిధులు రైతులు వేసిన పామాయిల్ పంటను పరిశీలించారు.ఆధునిక సాంకేతిక సహకారంతో పొలంలో పాయిల్ చెట్లకు సోకిన వైరస్‌ను శాటిలైట్ ద్వారా ఇంటి నుంచే తెలుసుకోవచ్చునని ప్రతినిధి నాగశ్రీ తెలిపారు. కార్యక్రమంలో ప్రతినిధి గువ్వాని నరేశ్, రైతు రవిందర్ పాల్గొన్నారు.

## పలువురు నల్లమల వాసులకు డాక్టరేట్లు

లింగాల/బల్మూరు, నవంబర్ 1: మండలంలోని మగ్దూంపూర్ గ్రామానికి చెందిన కేతావత్ సైదులు బుధవారం డాక్టరెట్ పట్టా పొందారు. కల్వకుర్తిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సహాయ ఆచార్యులుగా పని చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బంజార మౌఖిక కథల పరిశీలన అంశంపై ఆంధ్ర సారస్వత ప్రిన్సిపల్ డాక్టర్ సిల్మానాయక్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసినట్లు తెలిపారు. మండల కేంద్రం బల్మూరు గ్రామానికి చెందిన పడాల నందకిషోర్, తెల్జీర్ సురేష్‌కుమార్ బుధవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ పట్టాలు పొందారు. నందకిషోర్ మహబూబ్‌నగర్ జిల్లాలో గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలు విధానంపై, సురేశ్‌కుమార్ రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధనపై అధ్యయనం చేశారు.

## ఉద్యోగులు నిస్వార్థంగా పని చేయాలి

■ జెడ్పీ సీఈవో ఉషా

■ కార్యదర్శులు, ఉపాధి, ఐకేపీ ఉద్యోగులతో సమావేశం

వంగూరు అక్టోబర్ 1: ఎన్నికల కోడ్ నేపథ్యంలో పంచాయతీ ఉద్యోగులు నిస్వార్థంగా పని చేయాలని జెడ్పీ సీఈవో ఉషా సూచించారు. మండల కేంద్రంలో శిథిలావస్థలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతు పనులను బుధవారం పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, ఉపాధి, ఐకేపీ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డీపీవో కృష్ణతో పాటు పాల్గొన్నారు. నర్సరీలు, పన్నుల వసూలుపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో ఫండరీనాథ్, ఎంపీడీవో విజయభాస్కర్, ఎంపీవో కృష్ణతో పాటు పంచాయతీ, ఉపాధి, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీపీఓ కృష్ణ

## నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణాలు



రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్

అచ్చంపేట టౌన్, నవం బర్ 1: అచ్చంపేట పట్టణం 10వ వార్డు వెంక టేశ్వర కాలనీలో రోడ్ల నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సిం హగౌడ్ పరి శీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణా ప్రభుత్వంలో గల్లీగల్లీలో నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణాలు చేప ట్టామన్నారు. అచ్చంపేట పట్టణంలో మరింత అభివృద్ధి జర గాలంటే బీఆర్ఎస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డా. గువ్వల బాలరాజును భారీ మెజార్టీతో విజయాన్ని అందిం చాలని ఓటర్లను కోరారు. కార్య క్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాల నీవా సులు భగవంత్ గౌడ్, బాదం రాజశేఖర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే ముస్లింలకు రక్షణ

వంగూరు, నవంబర్ 1: రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే ముస్లింలకు రక్షణ వుంటుందని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్, అచ్చంపేట బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌ఛార్జి ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు, చారకొండ మండలాల ముస్లింల ఆత్మీయ సమ్మేళనం బుధవారం మండల కేంద్రంలోని వైవీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ ఇసాక్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు కాకుండా ముస్లింలు ఏ పార్టీకి ఓటేసినా నష్టపోతారన్నారు. సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో లేనప్పటికీ ముస్లింల కోసం షాదీముబారక్ తీసుకొచ్చారన్నారు. గడిచిన తొమ్మిదేండ్లలో 2.68 లక్షల మందికి షాదీముబారక్ ద్వారా రూ.2600 కోట్లను సీఎం కేసీఆర్ అందించారన్నారు. 3280 మంది విద్యార్థుల ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లేందుకు ఉచితంగా రూ.656 కోట్లు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కేవలం 50 లక్షల జనాభా ఉన్న ముస్లింల కోసం రూ.2200 కోట్ల బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. దేశం మొత్తం ముస్లింల కోసం ఇంత పెద్దమొత్తంలో అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ అందించే విధంగా సీఎం కేసీఆర్ శాసనసభలో తీర్మానం చేస్తే కేంద్రం అడ్డుకుందని చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గంలో మైనారిటీల కోసం ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్న విప్ గువ్వల బాలరాజుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు లాలుయాదవ్, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్, వంగూరు, చారకొండ మండలాల కోఆప్షన్ సభ్యులు సాధిక్, సలీంతో పాటు నాయకులు జానీపాషా, నిజాముద్దీన్, ముస్లింలు పాల్గొన్నారు.



వంగూరులో మాట్లాడుతున్న ఇంతియాజ్ ఇసాక్